

# విద్యా కుసుమనికి విరాళాల సేకరణ

- ఎంబిబిస్ సీటు సాధించిన

చిట్టెల గాయత్రికి పలువురి ఆర్థిక సాయం

**మహమ్మదాబాద్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రానికి చెందిన చిట్టెల బాలకిష్టమ్మ, బాలకిష్టయ్య కూతురు గాయత్రి ఎంబిబిస్ సీటు సాధించి పటాన్ చెరువు రాజ రాజేశ్వరి మెడికల్ కాలేజీ లో అడ్మిషన్ తీసుకుంది. మిగతా 2 లో

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల నారాయణపేట





శనివారం 03 అక్టోబర్ 2026 పేజీలు:13



# గాంధీజీ చూపిన బాటలో నడుద్దాం

## - సత్యం, అహింస, శాంతి, సామరస్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం

## - డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్య మార్గాల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో ఉన్న గాంధీజీ విగ్రహానికి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ...మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సాధన కోసం పోరాడిందని తెలిపారు. మిగతా 2 లో

# కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు భరోసా

- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తోపాటు బంగారం ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్
- కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ శ్రేణుల పాలాభిషేకం

02లో



# జోగులాంబ గద్వాల జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

## - బిజెపి అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో

**ఆలంపూర్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్పురం ,దేవ బండ మరియు బింగి దొడ్డి గ్రామాల పొలాలు పర్యటించి అనంతరంబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూరైతులకు తక్షణమే రుణమాఫీ చేయాల రైతు భీమా ప్రీమియం తక్షణమే చెల్లించాలి ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం రాష్ట్రం లో తక్షణమే ప్రవేశపెట్టాలి రైతులకు ఇన్పుట్ సబ్సీడీ తక్షణమే ఇవ్వాలి అదే విధంగా జోగులాంబ గద్వాల జిల్లా లో గత 4 మాసాల నుంచి పూర్తి వర్ష కాలం. మిగతా 2 లో



# జోగులాంబ గద్వాల జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

మొదటిపేజీ తరువాయి

వర్షపాతం అత్యంత లోటుగా నమోదైనట్లు ఐ ఎండి ప్రకారం నమోదైనది జిల్లాలో ఉన్నటువంటి దాదాపు వర్షాధార పంటలు పూర్తిగా ఎండిపోయినవి ప్రతి పంట విషయంకి వస్తే ప్రతి ఎకరాకు కనీసం 20 కేజీలు కూడా వచ్చే పరిస్థితి లేదు కాబట్టి ప్రతి పంట పెద్ద ఎత్తున నష్టం జరిగినది తెలంగాణ రాష్ట్రంలో ఐ ఎండి ప్రకారం 17% లోటు వర్షపాతంగా నమోదు అయినది కావున జోగులాంబ జిల్లా విషయానికి వస్తే 33 జిల్లాలలో నే అత్యంత లోటు వర్షపాతం జోగులాంబ గద్వాల జిల్లాలో 41.3% లోటు నమోదు అయినది కాబట్టి తక్షణమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులు వివిధ బ్యాంకు ద్వారా తీసుకున్న ఋణాన్ని పూర్తిగా మాఫీ చేయాలని.అదే విధంగా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డ్రిప్పు కానీ స్పింక్లర్స్ 100% సబ్సిడీతో రైతులకు అందజేయాలని అదేవిధంగా దానితోపాటు కర్ణాటక ప్రభుత్వాన్ని ఒప్పించి ఆర్డీఎస్ కు నీళ్లు పంట చేతికి వచ్చేంతవరకు నీళ్లు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు దీనితోపాటు తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు రైతు బీమా ప్రీమియం తక్షణమే చెల్లించాలని పై సమస్యలన్నీ పూర్తయినంతవరకు రైతులతో కలిసి పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు తెలుగు నరసింహ, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నాయకులు బింగిదొడ్డి లక్ష్మన్న, ప్రదీప్ శెట్టి, శ్రీకాంత్ ముదిరాజ్ ,తిమ్మారెడ్డి, రజక నరసింహులు ,వీరన్న మరియు రైతులు పాల్గొన్నారు.




# కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు భరోసా

మొదటిపేజీ తరువాయి

**వనపర్తి, అక్టోబరు 2 (ప్రజాజ్యోతి):**

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అప్పటి ప్రభుత్వం ప్రారంభించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్‌గౌడ్, నందిమల్ల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం సామాజిక భరోసా కల్పించిందన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తొలుత రూ.50,116తో ప్రారంభించి, దశలవారీగా రూ.75,116, రూ.1,00,116కు పెంచినట్లు పేర్కొన్నారు. పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 16,78,347 మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లబ్ధి చేకూరిందని వారు తెలిపారు. ఇందుకోసం రూ.16,375.87 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాల ఆడబిడ్డలకు ఈ పథకం అండగా నిలిచిందన్నారు.

**'తులం బంగారం' హామీ ఏమైంది?**

ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తోపాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఉన్న పథకాలను కూడా సక్రమంగా అమలు చేయకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతోపాటు తులం బంగారం హామీని కూడా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గంధం విజయ్‌కుమార్, పరంజ్యోతి, కౌన్సిలర్ మురళీ సాగర్, హరిబాబు, కే. మాణిక్యం, వెంకట సాగర్, నాగమ్మ, కవితా నాయక్, యాదమ్మ, నక్క సరోజ, అంబటి పద్మ, బోయ లక్ష్మి, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన బాటలో నడుద్దాం

మొదటిపేజీ తరువాయి

అదే స్ఫూర్తితో ప్రస్తుతం కూడా రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని ఆయన పేర్కొన్నారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంజీవ్ ముదిరాజ్ అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్య మార్గాల్లో నడుస్తూ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన బాటలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మల మమత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, వినోద్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, సీజే బెనహర్, వేముల కృష్ణయ్య, ఎం.ఏ. కలీమ్, బంగ్లా రవి, రాములు యాదవ్, అజ్మత్ అలీ, మహేందర్, కార్పొరేటర్లు తాహెర్, రమేష్‌బాబు, శేఖర్, ఉమర్ కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా కుసుమానికి విరాళాల సేకరణ

మొదటిపేజీ తరువాయి

ఆమె చదువు నిమిత్తం ఉమ్మడి మండలం లోని పలువురు నాయకులు 30000 రూపాయలు పోగు చేసి శుక్రవారం గాయత్రి కి అందజేశారు. గాయత్రి భవిష్యత్తు లో మంచి స్థాయి కి ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఉమ్మడి మండలాల నాయకులు ఆకాంక్షించారు.



# ప్లాస్టిక్ నివారణ పై వడ్డేపల్లి మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమం

## - ప్లాస్టిక్ సంచులు,కవర్లు వద్దు,బట్ట సంచులే ముద్దు బట్ట సంచుల పంపిణీ

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:**



అలంపూర్ నియోజకవర్గ వడ్డేపల్లి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఉద్దేశంతో శాంతినగర్ సేవా సమితి ఆధ్వర్యంలో షేక్ అస్లాం షరీఫ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బందికి బట్ట సంచులను పంపిణీ చేశారు.మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని, ప్రజల్లో అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలకు మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.చైర్ పర్సన్ మాట్లాడుతూ,మున్సిపాలిటీని పరిశుభ్రంగా, పచ్చగా,ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని పారిశుధ్య కార్మికులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ బట్ట సంచులు పంపిణీ చేయడం మంచి సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. శాంతినగర్ సేవా సమితి ఆధ్వర్యంలో షేక్ అస్లాం షరీఫ్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

# మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల,స్వకుళసాలి మహిళ మండలి సభ్యులకు విరాళం అందజేత

**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:**

గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడుస్వగృహం నందు శుక్రవారం గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని వేదనగర్ కాలనీలో శ్రీ శివాలయ పాండురంగ మందిరం నందు నూతన పల్లకి కి 20,000/-రూపాయలను విరాళం అందజేసిన గట్టు మండల మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల బాసు హనుమంతు నాయుడు ఈ కార్యక్రమంలో చక్రీధర్ రెడ్డి,శ్రీరాములు, ముని రెడ్డి,డ్యామ్ శ్రీనుచంద్రశేఖర్, నరసింహులు, గోవిందు, విజయ్, మనోహర్,తిమ్మప్ప,రాముడు,మరియు స్వకుళసాలి సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# అయిజ పట్టణంలో బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి చూడాలి చైర్మన్ సీఎం.సురేష్

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:**





ఐజా పట్టణంలో శుక్రవారం సంత బజారులో,అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం.సురేష్ హాజరై అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల బాలబాలికల విద్య, ఆరోగ్యం,భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని,18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు జరపడం చట్టవిరుద్ధమని చిన్న వయసులోనే వివాహం చేస్తున్న వారి విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎందుకంటే చిన్న వయసులోనే వివాహం చేయడంతో ఆ బాలికలు అనారోగ్యాల కు గురవుతున్నారు తెలిపారు.ప్రతి బాలబాలికకు విద్యను అందించి,వారి ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు,ప్రజలు సహకరించాలని సూచించారు.వివాహాలను నివారించడం ప్రభుత్వ శాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి వాటిని అడ్డుకోవాలని పిల్లల హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.బాలికలు విద్యను పూర్తిచేసుకుని ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని కోరారు.బాల్య వివాహాలను అరికడతామని, బాలబాలికల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తామని,ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎం. జ్యోతి,7వ వార్డు కౌన్సిలర్ అశ్వ సరోజమ్మ,12 వ వార్డు కౌన్సిలర్ పాగుంట శారద సువర్ణ,17వ వార్డు కౌన్సిలర్ మాల పద్మమ్మ, 18 వ వార్డు కౌన్సిలర్ నర్సమ్మ 1వ వార్డు కౌన్సిలర్ తిరుమలేష్,15వ వార్డు కౌన్సిలర్ సులోచనమ్మ, 2వ వార్డు కౌన్సిలర్ రజాక్,9వ వార్డు కౌన్సిలర్ ఎర్రకలి శివ, 14 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కృష్ణ, 16వ కౌన్సిలర్ మద్దిలేటి,కో-ఆప్షన్ సభ్యులు నాగన్న గౌడ్, మౌలా,పార్టీ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్, రఘు,అశ్వ పెద్దయ్య, మైనర్ బాబు, పూజారి అశోక్, డ్రిప్ శేఖర్, మహేంద్ర,వీరేష్, నాయకులు నరేష్,చంటి, రామకృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,మున్సిపల్ ఆర్పీలు, నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02**

ఐజ మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్,కే.శకుంతల భీమన్న,కార్యదర్శి స్వాతి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పట్టానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్,సెక్రెటరీ మాట్లాడుతూ,బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు వ్యవసాయ మండల అధికారి జనార్దన్, ఎంపీవో మనోహర్, ఏఎన్ఎం రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి,ఆశా వర్కర్ సుజాత,ఫీల్డ్ అసిస్టెంట్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డేపల్లి మున్సిపాలిటీలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:**

వడ్డేపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను చైర్మన్ ఎన్.మంజుల ధర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ ఎన్.మంజుల ధర్మ మాట్లాడుతూ, గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. స్వచ్ఛత ,సేవాభావం, సామాజిక బాధ్యతతో పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.అశోక్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస,స్వచ్ఛత మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,పట్టణ పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. జయంతి వేడుకల అనంతరం స్వచ్ఛత హీ సేవా2026' కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది,మెప్మా సిబ్బంది,పట్టణ ప్రజలందరూ స్వచ్ఛ ప్రతిజ్ఞలో పాల్గొని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛతను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఆర్. సారంద,1వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కుర్వ పావని,3వ వార్డు కౌన్సిలర్ శ్రీ వెంకట్రామన్,8వ వార్డు కౌన్సిలర్ ఎన్.జయశ్రీ, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





## చిన్న తాండ్రపాడు గ్రామంలో గాంధీజీ 157వ జయంతి

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 02:**

ఐజ మండలంచిన్న తాండ్రపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడేసాబ్ యాదవ్,గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ సుధాకర్ గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుట్కనూర్ బిందాస్,మేడికొండ సర్పంచ్ అశోక్,వేణి సూపురం సర్పంచ్ జనార్దన్,ఉప్పల్ క్యాంప్ సర్పంచ్ కిరణ్, నౌరోజీ క్యాంప్ సర్పంచ్ వెంకన్న,పులికల్ సర్పంచ్ దేవరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.మహేష్ నాయుడు,మాజీ సర్పంచులు భద్రయ్య, నర్సోజి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాగూర్ కృష్ణ,డాక్టర్ చెన్నయ్య,వార్డు సభ్యులు ప్రకాశం నాగరాజు,సురేష్,గడ్డం యేసు,చిన్న తాండ్రపాడు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బెటాలియన్‌లో ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) అక్టోబర్ 02:**



పదవ బెటాలియన్‌లో జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ బి. ఆదినారాయణ హాజరయ్యారు. మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ బి. ఆదినారాయణ మాట్లాడుతూ,మహాత్మా గాంధీ గురించి తెలియని వారు ఎవరూ ఉండరని,ఆయన సత్యం,అహింస, పరిశుభ్రత,క్రమశిక్షణ వంటి విలువలను ప్రజలకు ఆదర్శంగా నిలిపారని అన్నారు. గాంధీజీ చూపిన మార్గాన్ని కేవలం స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను మన రోజువారీ జీవితంలో ఎంతవరకు ఆచరిస్తున్నామో ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడూ తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ముఖ్యంగా పోలీస్ సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, క్రమశిక్షణతో మరియు అంకితభావంతో నిర్వహిస్తూ దేశ సేవలో భాగస్వాములు కావాలని తెలిపారు. అలాగే ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, సైబర్ నేరాలు వంటి వాటి కారణంగా అనేక కుటుంబాలు మరియు యువత ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. యువత ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండి, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలు, మోసాలు లేదా సైబర్ నేరాలకు గురైతే అప్రమత్తంగా ఉండి, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. లాల్ బహదూర్ శాస్త్రి సరళత,నిజాయితీ,దేశభక్తి మరియు కర్తవ్యనిష్ఠ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని,ఆయన జీవిత విలువలను స్ఫూర్తిగా తీసుకుని సమాజం మరియు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ఆర్.పి.సింగ్,శ్రీనివాస్, రాజేష్,ఇన్‌స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి, తిరుపతి,లక్ష్మణ్‌తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణలక్ష్మి అండ

### - పన్నెండేళ్లలో లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి





**మహబూబ్‌నగర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో):**

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకానికి ప్రత్యేక స్థానం ఉందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ప్రారంభమై పన్నెండేళ్లు పూర్తయిన సందర్భంగా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి మహిళలతో కలిసి ఆయన పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం మేనమామలా అండగా నిలిచిందన్నారు. వివాహ ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న అనేక కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పించిందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల్లో కళ్యాణలక్ష్మికి ప్రత్యేక స్థానం ఉందని ఆయన అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోనే సుమారు పది వేల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజల తరఫున కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కళ్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్లాక్ టవర్ వద్ద గాంధీజీకి ఘన నివాళులు

### గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అదనపు కలెక్టర్, మేయర్, డిప్యూటీ మేయర్



**మహబూబ్‌నగర్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ పట్టణంలోని క్లాక్‌టవర్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ సురేందర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సత్యం, అహింస, శాంతి, సామరస్య విలువలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డితో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీజీ,లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు నివాళులర్పించిన బాసు హనుమంత నాయుడు

## - గాంధీజీ,లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మార్గంలో నడుద్దాం





**గద్వాల ప్రజా జ్యోతి అక్టోబర్ 02:**

గద్వాల జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ 157వ జయంతి భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు,గద్వాల మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బిఎస్ కేశవ్ పార్టీ శ్రేణులతో కలిసి బాసు పూలమాల వేసి, మహాత్ములకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సహనంతో శాంతియుత పంథా ద్వారా మాత్రమే గమ్యాన్ని చేరుకో గలం. ప్రపంచానికే గాంధీజీ కార్యాచరణ అనుసరణీయ మన్నారు. పరాయి పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం గాంధీజీ అనుసరించిన శాంతియుత పోరాట పంథా ప్రపంచ ప్రజాస్వామిక ఉద్యమాలకు స్వయంపాలనకు మార్గదర్శకంగా నిలిచిందని.సబ్బండ వర్గాలు సకలజనులు అభివృద్ధి చెంది,గ్రామ స్వరాజ్యం ఫరిఢవిల్లేలా పదేండ్ల బీఆర్ఎస్ పాలన సాధించిన ప్రగతి వెనుక గాంధీజీ ఆదర్శాలున్నాయన్నా దేశానికందించిన సేవలను చేసిన త్యాగాలను స్మరించు కున్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు, నిరాడంబరుడు,జై జవాన్ - జై కిసాన్ నినాదకర్త,మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా స్మరించుకున్నారు.ఆయన దేశభక్తి, నిజాయితీకి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు చిత్తరి మంజుల రాణి కిరణ్,కమ్మరి సునీత రాము,లత రామకృష్ణ,పులిపాటి వెంకటేష్,చంటన్న జగదీష్,దుబన్న,గువ్వల గోపాల్, నరసింహులు,మోహన్ యాదవ్, కోటేష్, యూసఫ్, లక్ష్మీకాంత్ రెడ్డి,కురవ పల్లయ్య,చక్రీధర్ రెడ్డి,మోనేష్ మరోజు, రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,భాస్కర్ యాదవ్,శ్రీరాములు,జాంపల్లి భరత్ సింహారెడ్డి, హరి,ముని రెడ్డి,డ్యామ్ శ్రీను, మాలిక్, యుగంధర్, రాము, నరసింహులు,గోవిందు, వీరేష్,తిమ్మప్ప, రాముడు, మల్లి కార్జున్, మహేందర్,నరేష్, హరికృష్ణ,రాము,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# "కలం చేతిలో ఉంది.. రక్షణ ఎక్కడ.?"

## - జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

## - ఐజేయూ పిలుపుతో మహబూబ్‌నగర్‌లో నిరసన..

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ తీర్మానం మేరకు అక్టోబర్ 2ను 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం' గా పాటిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విగ్రహానికి సమర్పించారు. డిజిటల్, ప్రసార రంగాల్లో చోటుచేసుకుంటున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా సమగ్ర 'మీడియా కమిషన్' ఏర్పాటు చేయాలని ఐజేయూ ప్రతినిధులు డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తీసుకురావాలని కోరారు. కొత్త కార్మిక చట్టాల కారణంగా దెబ్బతిన్న 1955, 1958 నాటి పాత్రికేయుల చట్టబద్ధ రక్షణలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.2007 తర్వాత వేతన సవరణలు జరగలేదని పేర్కొంటూ, పాత్రికేయులకు నూతన వేతన మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపనున్న వినతిపత్రం ప్రతిని కార్యక్రమంలో ఆవిష్కరించారు.

**జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కరించాలి**

తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రతినిధులు




రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులందరికీ ఆరోగ్య కార్డులు మంజూరు చేసి, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయుల భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్ణయ్య, టీయూడబ్ల్యూజే/ఐజేయూ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కాటం నాగరాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, కోశాధికారి రఘు పాల్గొన్నారు. ప్రతినిధులు రవీందర్‌గౌడ్, వెంకటయ్య, మణి, గోకులం వెంకటేష్, ఆల సందీప్‌రెడ్డి, ఆర్వీ విజయ్, నాగరాజు, రహేమాన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐక్య కూటమికి మద్దతివ్వాలి: గద్వాల డిపోలో నేతల ప్రచారం

**గద్వాల అక్టోబర్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల ఆర్టీసీ డిపోలో ఐక్య కూటమి ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాబు,టీఎంయూ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి,ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు కమల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గద్వాల డిపో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్య కూటమి నాయకులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం నాయకులు డిపోలోని కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు.ఐక్య కూటమికి కార్మికులు మద్దతు ఇస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే దిశగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని,పెండింగ్‌లో ఉన్న 2025 పీఆర్సీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం,ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు.కార్మికుల ఐక్యతతోనే హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్న నాయకులు.ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం,ఉద్యోగ భద్రత,వేతనాలు,ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో గద్వాల డిపో కార్మికులు,యూనియన్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గుర్తింపు సంఘం ఎన్నికల్లో బస్సు,నిచ్చెన గుర్తుపై ఓటు వేసి ఐక్య కూటమికి మద్దతు ఇవ్వాలని నాయకులు కార్మికులను కోరారు.



# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి సబ్సిడీతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవకాశం

**గద్వాల అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ అబ్దుల్ కరీం సూచించారు. పథకం ప్రచారంలో భాగంగా 'సేవా సేతు అభియాన్' పేరుతో గద్వాల విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వద్ద మూడు రోజుల పాటు నిర్వహించే అవగాహన శిబిరాన్ని శుక్రవారం రెడ్కో, విద్యుత్ శాఖ అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఈ అబ్దుల్ కరీం మాట్లాడుతూ,పథకానికి దరఖాస్తు చేసుకునే వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందించడంతో పాటు ఇంటి పైకప్పులపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తోందన్నారు.సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రతి నెలా 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందే అవకాశం ఉందన్నారు.పథకంపై ఆసక్తి ఉన్న వినియోగదారులు విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం 040-48526869 హెల్ప్‌డెస్క్ నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ రవిప్రసాద్,ఏడీఈ రమేష్ బాబు,అకౌంట్స్ అధికారులు రాజు,మదన్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టులో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

## - సత్యం, శాంతి, అహింసా మార్గాలు ఆదర్శం : బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లా కోర్టు ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు సీనియర్ న్యాయవాదులతో కలిసి గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం, శాంతి, అహింసా మార్గాల ద్వారా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, నిజాయితీ, అంకితభావంతో ప్రజాసేవకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. గాంధీజీ, శాస్త్రి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. 'సత్యమేవ జయతే', 'జై జవాన్‌జై కిసాన్' నినాదాల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, జీపీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోర్టు పీపీ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు మనోహర్‌రెడ్డి, ఎన్.పీ. వెంకటేష్, అనంతరెడ్డి, ఆడమ్స్, వీరారెడ్డి, కొండయ్య, రవికుమార్ యాదవ్, శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు ప్రభావతి, విష్ణువేద, రఘు, వంశీకృష్ణ, సాయితేజ, ఝాన్సీ, కోటికే రాము ముదిరాజ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# జైలు శిక్ష జీవితానికి ముగింపు కాదు.. మార్పుకు అవకాశం

## - ఖైదీలు తప్పులను పునరావృతం చేయకుండా గౌరవప్రదమైన జీవితానికి బాటలు వేసుకోవాలి : - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**

గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖైదీలతో అధికారులు మాట్లాడి వారి సంక్షేమం, సమస్యలు, పునరావా సానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత మాట్లాడుతూ.. జైలు జీవితం శిక్షను అనుభవించడానికే పరిమితం కాకుండా, జీవితంలో మార్పు తీసుకురావడానికి ఒక అవకాశంగా భావించాలని ఖైదీలకు సూచించారు. చేసిన తప్పులను తిరిగి చేయకుండా క్రమశిక్షణతో జీవించాలని, జైలు నుంచి బయటకు వెళ్లిన అనంతరం సమాజంలో గౌరవప్రదమైన జీవితం కొనసాగించేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. న్యాయపరమైన సహాయం అవసరమైన ఖైదీలు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్తును సానుకూలంగా మలచుకోవడానికి అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఖైదీల సంక్షేమం, పునరావాసం, వారు తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభించేలా ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు."జైలు శిక్ష జీవితానికి ముగింపు కాదు.. భవిష్యత్తును మార్చుకునేందుకు ఒక అవకాశం" అని ఎస్పీ అన్నారు. ఖైదీలు తమలో సానుకూల మార్పు తీసుకువచ్చి, ఇకపై చట్టాన్ని గౌరవిస్తూ మంచి పౌరులుగా జీవించాలని ఆకాంక్షించారు. జైలు సిబ్బంది ఖైదీల భద్రతతో పాటు వారి సంక్షేమం, మానసిక స్థైర్యం, సామాజిక పునరావాసానికి అవసరమైన సహకారం అందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి కాళిదాస్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు ఇందిర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, ఉప పోలీసు అధికారి వెంకటేశ్వర్లు తదితర అధికారులు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.




# సత్యం, అహింస, సేవా మార్గాలే గాంధీజీకి నిజమైన నివాళి

## - పోలీస్ అధికారులు, సిబ్బంది గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : అదనపు ఎస్పీ సురేష్‌కుమార్

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ సురేష్‌కుమార్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆచరిస్తూ దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటికీ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజంలో శాంతి, భద్రతకు కృషి చేయాలని పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన చూపిన విలువలను రోజువారీ జీవితంలోనూ ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేర సమాచార విభాగం ఉప పోలీసు అధికారి రమణారెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణయ్య, నగేష్, అశోక్‌కుమార్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ సుదర్శనమ్మ ని పరామర్శించిన ఆలంపూర్ నియోజకవర్గ - శాసనసభ్యులు విజయుడు

**ఆలంపూర్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో ఉత్తనూర్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్.ఎస్ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి తల్లి సుదర్శనమ్మ కిడ్నీ సమస్యతో కర్నూలులోని దీపక్ తేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి సుదర్శనమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే , ఆమెకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల బీఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతసామరస్యమే గాంధీజీకి నిజమైన నివాళి

## - గాంధీ ఆశయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**




భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. బాలకిషన్ మాట్లాడుతూ.. దేశంలో మతసామరస్యాన్ని, సామాజిక ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, సౌభ్రాతృత్వం వంటి విలువలు నేటి తరానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, దేశంలో మతపరమైన విభజన పెరుగుతోందని సిపిఐ భావిస్తోందని, సామాజిక ఐక్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన లౌకిక విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిరక్షించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మత విద్వేష ప్రసంగాలు, మూకదాడులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. హిందూముస్లిం ఐక్యతను బలోపేతం చేయడమే గాంధీజీకి నిజమైన నివాళి అని అన్నారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. "గాడ్సే భావజాలాన్ని ఓడించి.. గాంధీ భావజాలాన్ని గెలిపించడమే మన ముందున్న కర్తవ్యం" అని బాలకిషన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, పి. సురేష్, కె. పద్మావతి, కౌన్సిల్ సభ్యులు మహేష్‌బాబు, సత్యనారాయణరెడ్డి, చాంద్‌భాషా, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు రహిమాన్, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఇందిరక్క, భవాని, గుడ్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ .**

మండల పరిధితో పాటు వివిధ గ్రామపంచాయతీ లో మాత్ర గాంధీ జయంతి వేడుకలను ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీపనగండ్ల గ్రామ స్థానిక సర్పంచ్ మీసాల పార్వతమ్మ గోపాల్ దీన్నే సర్పంచ్ దొడ్డ కవిత బీసీ సెల్ మండల అధ్యక్షుడు బసవరాజు గౌడ్ ఉపసర్పంచ్ బాలపీరు యాదవ్ మాత్ర గాంధీజీ157 జయంతిని గ్రామ ప్రజలతో పాల్గొని నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి ఆశయాలను ప్రజలందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు."గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు" అని పేర్కొంటూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి గ్రామస్థుడు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు.అదేవిధంగా భవిష్యత్తులో గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా నీటి పొదుపు, నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. నీటి వనరులను



కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా వి బి జి రామజీ పథకం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వనరులు, పరిసరాలు, ఇతర ముఖ్య అంశాలను మ్యాప్ ద్వారా ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. విబిజి రాంజీ పథకంలో భాగంగా పనిచేసే శక్తి ఉన్న ప్రతి ఒక్కరికి గ్రామంలో 125 పని దినాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని గ్రామంలో వి బి జి రాంజీ పథకంలో కూలి చేసే ప్రతి మనిషికి జాబ్ కార్డు తప్పనిసరిగా పొందాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రమేష్ రెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామసభలతోనే గ్రామ అభివృద్ధి...

**అలంపూర్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మండల పరిధిలోని గుడి దొడ్డి గ్రామంలో వి బి జి రాంజీ- వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ వి జి పి పిలో భాగంగా గుర్తించిన పనులకు గ్రామసభ ఆమోదం కొరకు శుక్రవారం గ్రామసభ ఏర్పాటు చేయనైనది ఇట్టి గ్రామసభ యందు గ్రామ సర్పంచ్ వరలక్ష్మి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నీటి నిలువ కట్టడాలను నిర్మించుకొని భవిష్యత్తులో నీటి ఎద్దడిని ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలని గ్రామ ప్రజలకు తెలపడం జరిగినది ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతను నిర్మించుకుని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలపడం జరిగినది అలాగే రైతుల పొలం దగ్గర నీటి కుంటలను ఏర్పాటు చేసుకొని నీటిని సంరక్షించాలని, నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలియపరచడం జరిగినది. జిల్లా అధికారి హాజరై ఏపీడీ డిఆర్డిఏ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత. ప్రతి పొలమునకు పంట కుంట. ఊరికి ఊట కుంట నిర్మించుకోవాలని తెలపడం జరిగినది. ప్రజల భాగ్యస్వామ్యంతో గ్రామంలో అవసరమగు పనులను గుర్తించి వాటిని చేపట్టి గ్రామాభివృద్ధికి దోహదపడాలని తెలపడం జరిగినది. టెక్నికల్ అసిస్టెంట్ అశోక్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సంరక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ తరాలకు నీరు కరువవుతుందని తెలపడం జరిగినది ఇందుకుగాను గ్రామంలో నీటి నిల్వ చేసుకునే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు తెలపడం జరిగినది. ఇట్టి గ్రామసభకు సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ కార్యదర్శి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు హాజరు కావడం జరిగినది.







# ఆరోగ్య చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్‌ఓసీ పత్రం అందజేత

## - శాంతినగర్‌కు చెందిన నాయక భీమ్‌రెడ్డికి అందజేసిన

## - అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

**అలంపూర్ అక్టోబర్ 2(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామానికి చెందిన నాయక భీమ్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్యం కోసం రూ.5 లక్షల విలువైన ఎల్‌ఓసీ పత్రాన్ని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు అందజేశారు.ఈ సందర్భంగా భీమ్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే విజయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ నియోజకవర్గంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

## మక్తల్ నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్

**కృష్ణా అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్ మున్సిపాలిటీతో పాటు కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చూపిన మార్గం దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస, శాంతి అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా, సమాజంలో సమానత్వం, సామరస్యం, పరిశుభ్రత, స్వావలంబన, గ్రామ స్వరాజ్యం వంటి



విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సత్యం, అహింసతో కూడిన గాంధీజీ మార్గం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలనే సందేశాన్ని ఆయన అందించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. అలాగే దేశ సమగ్రత, ఐక్యత కోసం గాంధీజీ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ఆదర్శంగా తీసుకుని ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎండి సోఫీ యం రాము బాల్ రెడ్డి. ఉమేష్ భీమేష్ పరశురాం ఎల్ భీమేష్ చెన్నకేశవులు బి రాజు పరశురామ్ గౌడ్ ఖానాపూర్ బాలు నరేష్ ఆనంద్ మరియు కృష్ణ మండల జనసేన నాయకులు మాడి హనుమంతు రమేష్ గాడిపే అంజప్ప చక్రవర్తి శ్రీకాంత్ తరుణ్ లక్ష్మణ్ సామాజిక కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

# గాంధీ ఆశయాలను ఆచరించాలి

**- అహింస, సత్యం, శాంతి, మానవతా విలువలు మానవాళికి ఎంతో అవసరం :**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, సహనం, శాంతి, మానవతా విలువలు నేటి సమాజానికి, మానవాళికి ఎంతో అవసరమని అన్నారు. గాంధీజీ ఆశయాలు, విలువలు కేవలం జయంతి వేడుకలకే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం, మానవతా విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, పరిపాలన అధికారి సువర్ణరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ సభలతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

**- ప్రజల భాగస్వామ్యంతో పనుల ఎంపిక.. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు :**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**






**మహబూబ్‌నగర్, అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో):**

గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం అడ్డకల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం అడ్డకల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు సంబంధిత అధికారులతో కలిసి హాజరై ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై చర్చించారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా నిలుస్తాయని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. వీబీజీరామ్‌జీ పథకం కింద గ్రామానికి అవసరమైన పనులను గుర్తించడం, వాటి ప్రాధాన్యతను నిర్ణయించడం, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనులను ఎంపిక చేయడం వంటి అంశాలపై గ్రామ సభలో చర్చించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూపొందించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**జనంపేటలోనూ గ్రామ సభ:**

అనంతరం మూసాపేట మండలం జనంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హాజరయ్యారు. సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సిబ్బందితో కలిసి గ్రామ అభివృద్ధి అవసరాలు, ప్రజల ప్రాధాన్యతలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. జనంపేటలో కూడా వీబీజీరామ్‌జీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామ ప్రజల అవసరాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపిక చేసే అంశంపై చర్చించారు. గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టే ప్రక్రియ కొనసాగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

# సోలార్ ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)**



పీఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద అర్హులైన విద్యుత్ వినియోగ దారులకు ప్రయోజనం కల్పించేందుకు నాగర్ ర్నూల్ డివిజన్ పరిధిలో అ క్టోబర్ 02 నుంచి 04వ, తేది వరకు నిర్వహించే " సేవాసేతు" క్యాంపును శుక్రవారంఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి యన మాట్లాడుతూ ఇంటి పైకప్పులపై రూఫ్ టాఫ్ సోలార్ ప్లాట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అర్హులైన వినియోగదారులకు క్యాంపులో దరఖాసు చేసుకొని ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని విద్యుత్ శాఖ ఎస్.ఈ నరసింహారెడ్డి వినియోగదారులను కోరారు.

# చలో అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీ రోస్టర్ సవరణ సాధనకై

## మాల,మాల ఉపకులాలను విద్యా, ఉద్యోగాలకు దూరం చేసే కుట్రను తిప్పికొడదాం

**కృష్ణా అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)**

కృష్ణ మండల , హిందూపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే , అంబేద్కర్ విగ్రహాల దగ్గర మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో అక్టోబర్ 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది. మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు అనిల్ కుమార్‌లి మాట్లాడుతూ మాలలు సంఘటితంగా పోరాడి రిజర్వేషన్ ఫలాలను అందిపుచ్చుకోవాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. మాలలను విద్య ఉద్యోగాలకు దూరం చేసే కుట్ర భాగంగానే రోస్టర్ నెంబర్ 22 ను మాల,మాల ఉప కులాలకు కేటాయించడం జరిగిందని దీనిని వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనంతరం రోస్టర్ విధానం ద్వారా ఆయా సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ఫలాలను అందిస్తామని ప్రభుత్వం ప్రజలను నమ్మించి అశాస్త్రీయ పద్ధతిలో రోస్టర్ విధానాన్ని అమలు చేసారాని , ప్రభుత్వం దగ్గర విధివిధానాలు రూపకల్పన లేకపోవడంతో ఇష్టానుసారంగా రిజర్వేషన్లను రోస్టర్ విధానం పేరుతో గ్రూప్ 3లో ఉన్న మాల,మాల 28 ఉపకులాలకు చెందిన విద్యార్థి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నది అని ఆగ్రహం వెక్తం చేసారు . రిజర్వేషన్ అమలు తర్వాత వచ్చినా ఏ నోటిఫికేషన్లలో కూడా గ్రూప్-3 సామాజిక వర్గాలకు ఒక్క పోస్ట్ కూడా కేటాయించలేదు. పైగా ఓపెన్ క్యాటగిరి పేరుతో ఎన్ని పోస్టులు ఉన్నా కూడా అందులో సగం పోస్టులు ఓపెన్ క్యాటగిరి పేరుతో పక్కకు పెట్టి రిజర్వేషన్ కేటగిరీలకు సంబంధించిన వారికి జీరో పర్సెంట్ రిజర్వేషన్ ని అమలు చేస్తున్నారు అని పెరుకొన్నారు . ఈ అన్యాయంపై ఇప్పటికే రాష్ట్రంలో అనేక మంది మేధావులు మాట్లాడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటు అన్నారు . వెంటనే రోస్టర్ విధానాన్ని సరించి మాల, మాల ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ మండల్ ఉపాధ్యాక్షులు బీమేష్ మాట్లాడుతూ రోస్టర్ విధానాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సభను విజయవంతం చేయడంతో పాటు మాలలు



సంఘటితంగా పోరాడటం ద్వారానే మన హక్కులను పొందుతామని అన్నారు. మాలకు నష్టం జరిగిపోయిందని ఇప్పటికైనా మేలుకొని సంఘటిత పోరాటాల ద్వారానే రిజర్వేషన్ ఫలాలు పొందుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు అనిల్ కుమార్ , ఉపాధ్యక్షు బీమేష్ , బి మహాదేవ్ , బసిలింగప్ప , అంజప్ప , అశోకు , బి సురేష్ , డి మహేంద్ర , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

---

## సాగునీటి కల సహకారం దిశగా గోపాల్ దీన్నే- సింగోటం లింకు కెనాల్

### - తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సెంటుకు గుంటకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు శుక్రవారం నాడు వల్లభాపూర్ గ్రామ శివారులో







సింగోటంగోపాల్ దీన్నే లింకు కెనాల్ కు భూమి పూజ చేశారు సుమారు 150 కోట్లతో నిర్మిస్తున్న ఈ లింకు కెనాల్ ను వచ్చే సంవత్సరం లోపు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కాంట్రాక్టర్ ని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు భూములు కోల్పోతున్న రైతులకు ప్రజాపాలన ప్రభుత్వం ప్రతి రైతుకు నాయం చేస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు భూములు కోల్పోతున్న రైతులు సంబంధిత అధికారులకు సహకరించి లింకు కెనాల్ పనులను త్వరగా పూర్తి చేయడానికి రైతులు సహకరించాలని మంత్రి జూపల్లి కోరారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్. పర్యాటక శాఖ అధికారి నరసింహ. వీపనగండ్ల మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి మాజీ జడ్పిటిసి కృష్ణ ప్రసాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి బొల్లారం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి సర్పంచ్ రామన్ గౌడ్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి. గోపి. ప్రతాప్ రెడ్డి మహేష్ కానముని బాలపిరు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## బాల్యవివాహాల నరికట్టాలి

### గాంధీ జయంతి వేడుకల్లో

### ప్రజలకు అవగాహన

నారాయణపేట జిల్లా నర్వ మండలం ఉందేకోడ్ గ్రామంలో శు క్రవారం గాంధీ జయంతి వేడుకలు జరిగింది ఇందులో భాగంగా బాల్య వివాహాల గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అలాగే విబిజీ రాంజీ పథకం లో కొత్తపనులు గురించి రైతులకు వివరిచడం జరిగింది గ్రామంలో యువకులు రైతులు ఆసక్తీ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఇందులో గ్రామ సర్పంచ్ జగన్నాథం గారు ఉపసర్పంచ్ రాజుగారు సెక్రెటరీ సత్యనారాయణ గారు జిపిఓ స్వాతి ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ గారు వ్యవసాయ అధికారి జానీ జైల్ సింగ్ మరియు ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయడం జరిగింది.





---

# గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ దోహదం

### - గ్రామాభివృద్ధికి మ్యాప్ కీలకం

### - వీబీజీ రామ్‌జీ పథకంపై కొప్పునూరులో గ్రామసభ

**చిన్నంబావి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.అనంతరం వీబీజీ- రామ్‌జీ పథకం పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.గ్రామంలోని కుంటలు, చెరువులు, వ్యవసాయ భూములు, ఇళ్ల వివరాలను మ్యాప్ ద్వారా రైతులకు వివరించారు. ఊట కుంటల ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలు, వాటిని ఏర్పాటు చేసుకునే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు శ్రీనివాసులు, మదిలేటి, జగదీష్, ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కుర్మయ్య, అంగన్ వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు, ఉపాధి హామీ కూలీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ వారసత్వ గుర్తింపు దిశగా ముడుమాల్‌కు మరో కీలక అడుగు

## ఏయస్ఐ తెలంగాణ వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సంయుక్త క్షేత్ర పరిశీలన

### - ముడుమాల్‌కు అపారమైన పురావస్తు, ఖగోళ, సాంస్కృతిక ప్రాధాన్యం: ఎ యస్ ఐ అధికారులు

**కృష్ణా అక్టోబర్ 02 అక్టోబర్ (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా, కృష్ణ మండలం, ముడుమాల్ గ్రామంలోని విశిష్ట మెగాలిథిక్ మెన్హిర్స్ ప్రదేశాన్ని మంగళవారం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎ యస్ ఐ), తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్‌కు చెందిన అధికారులు, పురావస్తు నిపుణులు సంయుక్తంగా పరిశీలించారు.అధికారుల బృందం క్షేత్రస్థాయిలో మెన్హిర్లు, స్టోన్ సర్కిల్స్, మెగాలిథిక్ సమాధులు, భారీ శిలలు, వాటి అమరికలను పరిశీలించింది.

**ప్రపంచ వారసత్వ గుర్తింపునకు విశిష్టమైన ప్రదేశం: డా. నిహిల్ దాస్**

డా. నిహిల్ దాస్, సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎ యస్ ఐ), హైదరాబాద్ సర్కిల్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖ సంరక్షణలో ఉన్న ముడుమాల్ మెగాలిథిక్ ప్రదేశం ఇప్పటికే యునెస్కో ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితా ( యునెస్కో వరల్డ్ హెరిటేజ్ టెంతటివ్ లిస్ట్) లో చోటు పొందిందన్నారు. దీనిని ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చే దిశగా తెలంగాణ వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సంయుక్తంగా అవసరమైన అధ్యయనాలు, డాక్యుమెంటేషన్ చేపడుతున్నాయని తెలిపారు.ముడుమాల్‌లోని మెగాలిథిక్ సమాధులు, మెన్హిర్లు, స్టోన్ సర్కిల్స్, భారీ శిలలు, వాటి ప్రత్యేక అమరికలు అత్యంత అరుదైనవని పేర్కొన్నారు. వాటికి ఖగోళ అంశాలు, సూర్యగమనంతో ఉన్న సంబంధం ఈ ప్రదేశానికి ప్రత్యేక గుర్తింపును కల్పిస్తోందన్నారు. ప్రపంచ వారసత్వ పరిభాషలో ఔటస్టాండింగ్ యూనివర్సిల్ (ఓయూవీ) ను నిర్ధారించడంలో ఇటువంటి ప్రత్యేక లక్షణాలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.ముడుమాల్‌ను కేవలం సంరక్షించడమే కాకుండా, దాని సహజ స్వరూపానికి భంగం కలగకుండా సమగ్ర స్టేట్ మనేజ్మెంట్ ప్లాన్ రూపొందించి, ఒక విశిష్ట మెగాలిథిక్ హెరిటేజ్ పార్క్ తీర్చిదిద్దే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముడుమాల్ సంరక్షణ, అధ్యయనం, ప్రపంచ స్థాయి గుర్తింపు కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ వారసత్వ శాఖ మరియు దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్, సంబంధిత బృందాన్ని ఆయన అభినందించారు. ఈ ప్రదేశం సంరక్షణ, నిర్వహణ, అభివృద్ధి ప్రక్రియకు భారత ప్రభుత్వం తరఫున ఏ యస్ ఐ గరిష్ఠ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

**సహజ స్వరూపాన్ని కాపాడుతూ సంరక్షించాలి: డా. రోహిణి పాండే అంబేకర్**



డా. రోహిణి పాండే,డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎ యస్ ఐ మాట్లాడుతూ, దాదాపు 20 సంవత్సరాలుగా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్న తనకు ముడుమాల్ సందర్శన ఒక ప్రత్యేక అనుభూతిని కలిగించిందన్నారు.ఇక్కడి మెగాలిథిక్ సమాధులు, శిలావలయాలు ( స్టోన్ సర్కిల్స్ ), మెన్హిర్లు, వాటికి ఖగోళ అంశాలతో ఉన్న సంబంధం ఈ ప్రదేశానికి అరుదైన గుర్తింపును ఇస్తున్నాయని తెలిపారు.ముడుమాల్ సహజ స్వరూపాన్ని దెబ్బతీయకుండా సంరక్షించడమే అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.వారసత్వ ప్రదేశంలో వాహనాల వినియోగాన్ని పరిమితం చేసి, సందర్శకులు నడుచుకుంటూ ప్రదేశాన్ని పరిశీలించే విధానాన్ని ప్రోత్సహించాలని కోరారు.దేశ, విదేశాల నుంచి పర్యాటకులు, పురావస్తు పరిశోధకులు, విద్యార్థులు, వారసత్వ ప్రేమికులు ముడుమాల్‌ను సందర్శించి దాని విశిష్టతను తెలుసుకోవాలని ఆకాంక్షించారు. ప్రదేశంలోని ప్రతి అంశాన్ని ఎంతో ఆసక్తితో, సూక్ష్మంగా వివరించిన ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్ ను ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రపంచ వారసత్వ ప్రక్రియలో కీలక దశ:ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్**

దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్ మాట్లాడుతూ, ముడుమాల్ మెగాలిథిక్ మెన్హిర్స్ ప్రదేశాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చే ప్రక్రియలో ఈ సంయుక్త క్షేత్ర పరిశీలన అత్యంత కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.భారతదేశంలోని ప్రపంచ వారసత్వ ప్రదేశాలకు సంబంధించిన ప్రతిపాదనలు, ప్రాథమిక పరిశీలనలు, నామినేషన్ డోసియర్ తదితర ప్రక్రియల్లో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎ యస్ ఐ హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన డా. నిహిల్ దాస్, డా. రోహిణి పాండే అంబేకర్ తదితర అధికారులు ముడుమాల్‌ను క్షేత్రస్థాయిలో



పరిశీలించడం ఎంతో ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వ టూరిజం శాఖ ,తెలంగాణ వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా చేపట్టిన ఈ పరిశీలన ముడుమాల్ పురావస్తు, ఖగోళ, సాంస్కృతిక విశిష్టతలను మరింత సమగ్రంగా అధ్యయనం చేసేందుకు దోహదపడుతుందని తెలిపారు.ప్రపంచ వారసత్వ గుర్తింపు ప్రక్రియలో భాగంగా ప్రిలిమినరీ అసెస్మెంట్ కు సంబంధించిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపిందని, ప్రస్తుత సంయుక్త క్షేత్ర పరిశీలనతో తదుపరి ప్రక్రియ మరింత ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఎ యస్ ఐ అధికారులు చేసిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖతో సమన్వయంతో అవసరమైన అధ్యయనాలు, శాస్త్రీయ డాక్యుమెంటేషన్, సైట్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అంశాలను పూర్తి చేసి ప్రభుత్వానికి సమగ్రంగా అందజేస్తామని తెలిపారు.ముడుమాల్‌ను ప్రత్యేకంగా సందర్శించి విలువైన సూచనలు చేసిన ఎ యస్ ఐ అధికారులకు, తెలంగాణ ప్రభుత్వ వారసత్వ శాఖకు, నారాయణపేట జిల్లా యంత్రాంగానికి, కె. పి రావు , క్షేత్ర కు స్థానిక అధికారులకు, ముడుమాల్ గ్రామ ప్రజలకు మణికొండ వేదకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధికారుల సమన్వయంతో ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పురావస్తు, వారసత్వ రంగ నిపుణులు విద్యార్థులతో ముచ్చటిస్తూ ముడుమాల్ మెగాలిథిక్ వారసత్వ ప్రదేశం విశిష్టత, చారిత్రక ప్రాధాన్యం, దాని సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. ముడుమాల్ మెగాలిథిక్ వారసత్వ సంపదను శాస్త్రీయంగా సంరక్షిస్తూ, దాని సహజ స్వరూపాన్ని కాపాడుతూ, యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు దిశగా అన్ని సంస్థల సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా అధికారులు అభిప్రాయపడ్డారు.

---

# గాంధీజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి

### - అహింస, సత్యాగ్రహంతో ఎలాంటి కఠినమైన లక్ష్యాన్నైనా సాధించవచ్చు : బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆర్. శివరాజ్

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆర్. శివరాజ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్. శివరాజ్ మాట్లాడుతూ.. అహింసా మార్గంలో, సత్యాగ్రహంతో ఎలాంటి కఠినమైన పనినైనా సాధించవచ్చని మహాత్మా గాంధీజీ ప్రపంచానికి రుజువు చేశారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.దేశ యువత గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నడుస్తూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈశ్వరయ్య, కుర్వ సత్యం, మాజీ ఉపాధ్యక్షుడు తాటి గణేష్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, వేదవ్రత, సత్యం యాదవ్, కిషోర్, చిట్యాల సుధాకర్, గణేష్ యాదవ్, సాయిలు, గాయత్రి, అప్సర్, రమణ, సాయి, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నర్వలో ఘనంగా గాంధీ జయంతి

**నర్వ, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి నీ ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా నర్వ మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్ అజయ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి బుచ్చారెడ్డి, గ్రామ పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సత్యం, అహింస, సేవా మార్గాల్లో నడవడమే గాంధీజీకి నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, దండు అయ్యప్ప, కొండ శ్రీనివాసులు, వెంకటేష్ శెట్టి, జయరాములు శెట్టి, శంకర్, శరణప్ప, నర్సింహాస్వామి, ఆంజనేయ రెడ్డి, కావలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాధాకృష్ణ భవన్ లో గాంధీ,లాల్ బహద్దూర్ శాస్త్రి జయంతి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)**

గాంధీ జయంతిని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాధా క్రిష్ణ భవన్ లో శుక్రవారం బాపూజీ మహాత్మా గాంధీజీ మరియు ఇదే రోజు జన్మించిన భారత మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటా లకు పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు యస్. శ్రీధర్,ప్రధాన కార్యదర్శి వెంకటశెట్టి,మండల కార్యదర్శి యుగంధర్రెడ్డి,వెంకట్రాజు,పాపిరెడ్డి,కృష్ణయ్య,బాలస్వామి,పోల శ్రీనివాసులు,సుదర్శన్ గౌడ్,బాలస్వామి రావుల తోపాటు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులుపాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వక్తలు ప్రాంగిస్తూ ఒక కవి అన్నట్లుగా 'చేతి కర్ర తోడ సింహాలను అదిలించే, ఉప్పు తోడ రిపులను ఊదివేసే అర్ధనగ్న తపస్సుడైన "మహాత్ముడు" ధర్మమేఆయుధం,ధర్మమే ఆశయంగా పనిచేసిన గాంధీ మార్గము అనేది నాలుగక్షరాల పదం కాదు అక్షరాల అగ్నిపదం,నమ్మిన సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఆయనను మహాత్ముడిని చేశాయని కొనియాడారు. ఈ రోజున గాంధీజీ సందేశాన్ని అందరికీ చేరవేయడంతో పాటు శాంతి, సహనం పెంపొందించు కోవాలన్న భావనను వ్యాపింప చేయాలని ఐక్యరాజ్యసమితి నిర్మించింది,హింసను విడనాడని వారిపైన అహింసాత్మకంగా విజయం సాధించవచ్చని మహాత్ముడు నిరూపించినాడని పేర్కొన్నారు.సంవత్సరాలతేడా ఉన్న ఇదే రోజు జన్మించిన మాజీప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జీవితం,ఆదర్శవంతమైన జీవితం అని అందరికీ ఆచరణీయమని యావత్ జాతికి చిరస్మరణీయు లైన కొద్దిమంది నాయకులలో లాల్ బహదూర్ శాస్త్రి ఒకరని అన్నారు.




# రాష్ట్రంలో ఆరోగ్యశాఖ మంత్రి...

# పాలమూరులో గ్రంధాలయ చైర్మన్..!

- మంత్రి ఫోటో చిన్నదైతే.. హోదా కూడా చిన్నదేనా.?

- ఫ్లెక్సీలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు అవమానమంటూ ఎంఆర్పీఎస్ ఫిర్యాదు

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో):**

రాజకీయాల్లో ఫ్లెక్సీలకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రాధాన్యం ఇప్పుడు మరో చర్చకు తెరలేపింది. ఫోటో ఎంత పెద్దగా ఉంది.? ఎవరి ఫోటో పైన ఉంది.? ఎవరి ఫోటో కింద ఉంది.? హోదా ఏమని ముద్రించారు.? అన్నదే రాజకీయ ప్రోటోకాల్‌కు కొలమానంగా మారిందా.? అనే ప్రశ్నలు పాలమూరులో వినిపిస్తున్నాయి. మహబూబ్ నగర్ పట్టణంలో గురువారం జర్నలిస్టుల ఆరోగ్య శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో స్థానిక ఎమ్మెల్యే ఫోటోను పెద్దగా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫోటోను చిన్నగా కింది భాగంలో ముద్రించడంపై వివాదం నెలకొంది. అంతేకాకుండా మంత్రి దామోదర్ రాజనర్సింహ పేరుకు కింద "గ్రంథాలయ చైర్మన్" అనే హోదా పేర్కొన్నారని ఆరోపణలు వచ్చాయి. దీంతో "రాష్ట్ర మంత్రిని ఫ్లెక్సీలోనే గ్రంథాలయ చైర్మన్‌గా మార్చేశారా?" అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. "పదవి ఆరోగ్యశాఖ మంత్రి.. ఫ్లెక్సీలో హోదా మాత్రం గ్రంథాలయ చైర్మన్.. ఇదేం కొలత..? ఇదేంమర్యాద..!!" అంటూ సామాజిక మాధ్యమాల్లోనూ చర్చ జరుగుతోంది.

**ఫోటో సైజు రాజకీయ కొలమానమా?**

"దళిత మంత్రి కావడంతోనే తక్కువ చేసి చూపారా.?" ఎంఆర్పీఎస్ ఈ వ్యవహారంపై దక్షిణ తెలంగాణ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. ఫ్లెక్సీలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫోటోను చిన్నగా కింది భాగంలో ముద్రించడం, ఆయన హోదాను తప్పుగా పేర్కొనడం దళిత మంత్రిని తక్కువ చేసి చూపించే ప్రయత్నంగా ఉందని ఆయన ఆరోపించారు.



మంత్రి రాష్ట్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ ఫ్లెక్సీలో ఆయన హోదాను తప్పుగా పేర్కొనడం తీవ్ర అభ్యంతరకరమని శ్రీనివాస్ అన్నారు. ఈ వ్యవహారంపై స్థానిక డీఎస్పీ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేసి, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. "పేరు గొప్ప.. ఊరు దిబ్బ" కాకూడదంటున్న చర్చ ...ప్రజా కార్యక్రమాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సాధారణమే. కానీ పదవిలో ఉన్న వ్యక్తి హోదాను సరిగ్గా పేర్కొనడం, ప్రోటోకాల్‌ను పాటించడం కనీస మర్యాద అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. "చేతిలో అధికారం ఉన్నా.. ఫ్లెక్సీలో హోదా లేకపోతే ఏం లాభం.?" అన్నట్టుగా మారిన ఈ వ్యవహారం అధికార వర్గాల్లోనూ చర్చకు దారితీసింది. మొత్తానికి.. ఫ్లెక్సీలో ఫోటో చిన్నదా? పెద్దదా? అన్నది ఒక అంశమే. కానీ పదవిని చిన్నచూపు చూసే పరిస్థితి మాత్రం ఉండకూడదు. ఎందుకంటే "మాట జారితే వెనక్కి తీసుకోలేం.. ముద్రించిన ఫ్లెక్సీ మాత్రం పట్టణమంతా తిరుగుతుంది!" అన్న ఛలోక్తులు ఇప్పుడు పాలమూరు అంతటా వినిపిస్తున్నాయి.

# డి.పి.ఆర్.ఓ ఖబర్ధార్..!

-జర్నలిస్టుల హక్కులు కాలరాస్తే సాహించేదిలేదు

-ఇటు కలెక్టర్,అటు కమీషనర్లను తప్పుదోవ పట్టిస్తున్న వైనం

-అధికారి తీరుతో మారుమూల,ఏజెన్సీ ప్రాంత జర్నలిస్ట్ లకు తీరని అన్యాయం

-టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర నాయకులు

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 02 -(ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి తీరు,వ్యవహారంతో మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హతగల జర్నలిస్టులు తీరని అన్యాయానికి గురవుతున్నారని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇటు జిల్లా ఉన్నతాధికారులను అటు రాష్ట్రస్థాయి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని టీ.యూ.డబ్ల్యూ.జే.ఐజేయు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష-ప్రధాన కార్యదర్శు లు విజయ్ కుమార్,సురేష్ కుమార్ లు మండిపడ్డారు.శుక్రవారం ఐ.జే.యు జర్నలిస్టు సంఘం పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి నుండి అంబేద్కర్ కూడలివరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం గాంధీ పార్కు వరకు శాంతియుత ర్యాలీ చేపట్టి అనంతరం బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జిల్లాలోని జర్నలిస్టులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హతగల జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు రాకుండా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి(డిపిఆర్ఓ)కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు.నిబంధనల మేరకు అర్హతలు ఉన్న జర్నలిస్టులకు సైతం ఉద్దేశపూర్వకంగానే ద్రోహం చేయాలన్న లక్ష్యంతో ఇటు జిల్లా ఉన్నతాధికారులను, అటు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను తప్పుదోవ



పట్టిస్తున్నారని,ఫలితంగా జర్నలిస్టులు తీరని అన్యాయానికి గురవుతున్నారని మండిపడ్డారు.జర్నలిస్టుల స్వేచ్ఛను హక్కులను కాలరాసేఅధికారం ఎవ్వరికి లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.ఇప్పటికైనా డి.పి.ఆర్.ఓ తన తీరును మార్చుకోకపోతే టీ.యూ.డబ్ల్యూ.జే ఐ.జే.యు జర్నలిస్టు సంఘం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి,ప ట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజుగౌడ్,కల్వకుర్తి అధ్యక్షుడు కాస్తూరి శ్రీనివాసులు, అచ్చంపేట అధ్యక్షుడు సాయిబాబా వివిధ నియోజకవర్గాల,జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలుకాల కార్యవర్గసభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ముడుమాల్ బృహత్‌శిలాయుగ స్థల అభివృద్ధి,

## పరిరక్షణకు సహకారం అందిస్తామని నారాయణపేట కలెక్టర్ హామీ

**కృష్ణా అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ వారసత్వ శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జున్ రావు, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్‌తో కలిసి నేడు నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రియాంక, ఐఏఎస్‌ను కలిశారు. నారాయణపేట జిల్లాలో జాతీయ ప్రాధాన్యం కలిగిన వారసత్వ స్థలమైన ముడుమాల్ బృహత్‌శిలాయుగ స్థల సమగ్ర అభివృద్ధి, పరిరక్షణ, ప్రాచుర్యానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.



**సమావేశంలో కింది ప్రధాన ప్రతిపాదనలపై చర్చించారు:**

1. ముడుమాల్ బృహత్‌శిలాయుగ స్థలాన్ని సమర్థవంతంగా పరిరక్షించేందుకు స్థల సరిహద్దులను నిర్ధారించడం, గుర్తించడం.
2. స్థల అభివృద్ధి, పరిరక్షణ కోసం భూసేకరణ.
3. స్థలానికి రవాణా అనుసంధానం, చేరుకునే సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు బీటీ అప్రోచ్ రోడ్డు నిర్మాణం.
4. ముడుమాల్ చారిత్రక, పురావస్తు ప్రాధాన్యంపై అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం.
5. జిల్లాలో అవగాహనతో కూడిన వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక మార్గదర్శకులకు శిక్షణ ఇవ్వడం.
6. స్థలానికి ప్రాచుర్యం కల్పించేందుకు, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ముడుమాల్‌లో ప్రతి సంవత్సరం రెండు సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించడం.

జిల్లా కలెక్టర్ ఈ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించి, జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం, మద్దతు అందించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ముడుమాల్ బృహత్‌శిలాయుగ స్థల సంరక్షణ, పరిరక్షణ, ప్రాచుర్యంతో పాటు, దానిని ఒక ముఖ్యమైన వారసత్వ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని ఆమె హామీ ఇచ్చారు.

**జారీ చేసినవారు: తెలంగాణ వారసత్వ శాఖ హైదరాబాద్**

# శ్రీపురం అంగన్వాడీలో తొలిముద్దు ప్రారంభం

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)**

నాగర్కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం తొలిముద్దు అ ల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గీత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీత మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ ఇన్చార్జి సిడిపిఓ శోభారాణి మాట్లాడుతూ అంగన్వాడీలో విద్యను అభ్యసిస్తున్న మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు రోజు ఉదయం అల్పాహారంలో కిచిడి,ఉప్మా ను రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నుండి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సూపర్డెంట్ విద్యా ప్రకాష్, అంగన్వాడి పర్యవేక్షకురాలు పద్మ,బాలమణి,కృష్ణవేణి, గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,టీచర్లు గీతా,ప్రభావతి,బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.



# ఆపదలో అండగా.. ప్రతిభకు ప్రోత్సాహం

-కష్టాల్లో ఉన్న కుటుంబానికి జీపీఎల్ మిత్రుల చేయూత.

-ఎంబీబీఎస్ సీటు సాధించిన సలీమకు ఘన సన్మానం

- గూడెం మాజీ సర్పంచ్ చక్రవర్తి, సలీమకు రూ.5 వేల ప్రోత్సాహకం





**చిన్నంబావి, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన జీపీఎల్ మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. అదే గ్రామానికి చెందిన విద్యార్థిని సలీమ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ఆమెను సత్కరించి ప్రోత్సహించారు. అదే గ్రామానికి చెందిన సురేందర్ కుటుంబం ఇటీవల విద్యుత్ షాక్ కారణంగా ఇల్లు దగ్ధమై ఇబ్బందుల్లో పడింది. విషయం తెలుసుకున్న జీపీఎల్ మిత్రులు కుటుంబాన్ని పరామర్శించి, తమవంతు సహాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి ఈ సహాయం చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన పింజరి పెద్దఖాసీం కుమార్తె సలీమ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ చక్రవర్తి ఆధ్వర్యంలో సలీమతో పాటు ఆమె తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించారు. చక్రవర్తి రూ.5 వేల ప్రోత్సాహక నగదు అందజేశారు. సలీమ పట్టుదల, కృషి గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని, వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆపదలో చేయూత.. ప్రతిభకు ప్రోత్సాహం అందించిన జీపీఎల్ మిత్రులు, గ్రామ యువత చొరవను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చక్రవర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ఘనంగా గాంధీ జయంతి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 02-ప్రజా జ్యోతి**

గాంధీ జయంతి పురస్కరించుకొని నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీకి వైద్యులు, నర్సింగ్ అధికారులు ఆరోగ్య సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. రెసిడెంట్ మెడకల్ ఆఫీసర్ సి.నిఖిల్ రెడ్డి డా.నమిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,జాతిపిత చూపిన మార్గంలో నడవాలని,ప్రజాసేవ ఆరోగ్య పరిరక్షణలో నిబద్ధతగా పనిచేయడమే గాంధీజీకి నిజమైన నివాళిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్.రమ్యశ్రీ,నర్సింగ్ సూపరింటెండెంట్ పేర్సి సుమన్,రెణుక,హెడ్నర్స్ నిర్మల,పద్మ, సునిత, శ్వేతా, నర్సింగ్ అధికారులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గాంధి జయంతి

- జాతిపితకు నివాళులర్పించిన అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు




**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్ర వారం భారత స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ 157వ, జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడతూ "గాంధీ"అందించిన అహింస,సత్యం,శాంతిమార్గాలు నేటి సమాజానికి,పోలీస్ వ్యవస్థకు ఎంతో మార్గదర్శకమని, మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు,ప్రజా సేవకు పోలీసులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీ కి ఇచ్చే నిజమైన నివాళిఅని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్,ఎస్ఐలు రమేష్,శ్రీనివాస్,ఆర్.ఎస్ఐలు ప్రశాంత్, గౌస్ పాషా,శివాజీ, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్తీ కల్లు మాఫియా పై ఆరోపణలు.. మామూళ్ల మతలబేంటి..?

## - గౌడ కార్మికుల పొట్టకొట్టి.. రాజకీయ నాయకులు, అధికారులకు నెలనెలా మామూళ్లా?

## - "ఎవరికి ఎంత ఇస్తున్నారో లెక్కలు చెప్పాలి".. కౌండిన్య గౌడ సంఘం డిమాండ్

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి బ్యూరో):**

"కష్టపడేది గౌడ కార్మికుడు.. లాభాలు దండుకునేది మరొకరు.. నెలనెలా మామూళ్ల పేరుతో ఎవరెవరికి ఎంత వెళ్తోంది.?" మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం చుట్టుపక్కల కల్లు వ్యాపారంపై కౌండిన్య గౌడ సంఘం ప్రతినిధులు సత్యనారాయణ గౌడ్ హరి ప్రకాష్ గౌడ్ చేస్తున్న ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీశాయి. ఈత, తాటి చెట్లు గణనీయంగా లేకపోయినా కల్లు విక్రయాలు ఎలా సాగుతున్నాయి? సహజమైన కల్లు అందుబాటులో లేని ప్రాంతాల్లో విక్రయిస్తున్న కల్లు నాణ్యతపై పర్యవేక్షణ ఏమిటి.? వ్యాపార లావాదేవీలకు సంబంధించిన లెక్కలు ఎక్కడ.? అనే ప్రశ్నలను సంఘం ప్రతినిధులు లేవనెత్తుతున్నారు.

**"చెట్టు కనిపించదు.. కల్లు మాత్రం ఏరులై పారుతోంది!"**

మహబూబ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఈత, తాటి చెట్లు తగినంతగా లేవని, అయినప్పటికీ పెద్దఎత్తున కల్లు విక్రయాలు జరుగుతున్నాయని కౌండిన్య గౌడ సంఘం ప్రతినిధి సత్యనారాయణ గౌడ్ ఆరోపించారు. తాము విక్రయిస్తున్న కల్లు సహజమైనదా.? కృత్రిమంగా తయారు చేస్తున్నదా.? అన్నదానిపై సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఈత చెట్టు లేకుండా కల్లు ఎక్కడి నుంచి వస్తోంది.?" అని ప్రశ్నించిన ఆయన, కల్తీ కల్లు తయారీ, విక్రయాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు.

**మామూళ్ల ఆరోపణలపై లెక్కలు బయటపెట్టాలి.!**

కల్లు వ్యాపారంలో ఎమ్మెల్యే, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎక్సైజ్ అధికారులకు నెలనెలా మామూళ్లు ఇస్తున్నారంటూ సంఘం ప్రతినిధులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను అధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది."ఎవరికి ఎంత.? ఏ పేరుతో.? ఏ ఖాతాలో.? ఏ అధికారానికి.?" అన్నది ప్రజలకు తెలియాల్సిన విషయమని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఎమ్మెల్యేకు ఎంత, రాజకీయ నాయకులకు ఎంత, పార్టీ నాయకులకు ఎంత, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఎంత చెల్లిస్తున్నారో వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. "మామూళ్లు లేవంటే లెక్కలు చూపండి.. ఉంటే చర్యలు తీసుకోండి" అనే స్థాయిలో వ్యవహారంపై పారదర్శకత కావాలని కోరారు.

**లినాలుగు దశాబ్దాలుగా ఇదే తంతా?**

కల్లు గీత కార్మికులకు న్యాయం జరగడం లేదని, దాదాపు 40 సంవత్సరాలుగా తమకు అన్యాయం కొనసాగుతోందని సంఘం ప్రతినిధులు ఆరోపించారు. 1982 నుంచి జీ ఎల్ జీ లింగం గౌడ్ ఆధిపత్యంలో వ్యాపారం కొనసాగుతోందని, పేద గౌడ కార్మికులకు తగిన ప్రయోజనం దక్కడం లేదని వారు ఆరోపణలు చేశారు.

**సంఘం ఎన్నికలపైనా ఆరోపణలు**

గౌడ సంఘం ఎన్నికల నిర్వహణపైనా ప్రతినిధులు పలు ఆరోపణలు చేశారు. స్థానికేతరులకు పదవులు కట్టబెట్టడం, సభ్యుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ విషయంపై కూడా సంబంధిత సంఘం పూర్తి వివరాలు, ఎన్నికల రికార్డులను బహిర్గతం చేయాలని కోరుతున్నారు.తమ సమస్యలను ప్రశ్నిస్తున్న వారిని కేసుల పేరుతో భయపెడుతున్నారని కూడా వారు ఆరోపించారు.

**"కల్లు కార్మికుల చెమటకు లెక్క లేదా.?"**




కల్లు గీత కార్మికుల జీవనోపాధితో ముడిపడి ఉన్న వ్యవహారంలో పారదర్శకత అత్యంత అవసరమని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. కల్లు వ్యాపారానికి సంబంధించిన అనుమతులు, ఉత్పత్తివిక్రయాల వివరాలు, నాణ్యత పరీక్షలు, ఆదాయవ్యయ లెక్కలు, ఎక్సైజ్ శాఖకు చెల్లించే రుసుములు తదితర వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు."గౌడ కార్మికుడు చెట్టెక్కి చెమటోడ్చాలి.. ఇంకొకరు కూర్చొని లాభాలు లెక్కించాలా.?" అంటూ ప్రశ్నించారు. మొత్తంగా కల్లు వ్యాపారంపై వస్తున్న ఆరోపణలన్నింటినీ అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు అసత్యమైతే వాటిని ఖండిస్తూ సంబంధిత రికార్డులతో స్పష్టత ఇవ్వాలి."పొగ ఉన్న చోట నిప్పు ఉందో లేదో చూడాల్సిందే.. ఆరోపణలున్న చోట లెక్కలు బయటపెట్టాల్సిందే" ఇదే ఇప్పుడు పాలమూరు ప్రజల ప్రశ్నగా మారింది.

# పల్లె పల్లెలో "గాంధీ జయంతి " వేడుకలు

**మహమ్మాదాబాద్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)**

మహమ్మాదాబాద్ మండల వ్యాప్తంగాగాంధీ జయంతి తో పాటు లాల్ బహదూర్ శాస్త్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ లు విద్యా సంస్థ లల్లో బాపు, శాస్త్రి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రాథనిధులు మాట్లాడుతూ గాంధీ జీ దేశం కోసం చేసిన త్యాగం మరువ లేనిదని సత్యం, అహింస, శాంతి కోసం చేసిన ఆయన త్యాగం ప్రపంచం లో నేటిగి చరిత్ర లో ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



# సేవారత్న డాక్టర్ వెన్న ఈశ్వరప్ప జన్మదిన వేడుకలకు ఘన ఏర్పాట్లు

## - అక్టోబర్ 4న పల్లవి ఆడిటోరియంలో మహోత్సవం..

## ముఖ్య అతిథులుగా ఎంపీలు డాక్టర్ కె. లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**ప్రజా జ్యోతి మహమ్మదాబాద్:**




సమాజ సేవలో నిరంతరం ముందుంటూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న సేవారత్న అవార్డు గ్రహీత డాక్టర్ వెన్న ఈశ్వరప్ప జన్మదిన మహోత్సవాన్ని అక్టోబర్ 4వ తేదీన ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆహ్వాన కమిటీ సభ్యులు, అభిమానులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకలకు ఆధ్యాత్మిక వేత్తలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరుకానుండటంతో కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా ఆలంపల్లి కెంపిన మఠం, శ్రీ శాంత లింగేశ్వర విరక్త మఠం (వికారాబాద్, దుధని)కు చెందిన శ్రీ మ.ని.ప్ర డాక్టర్ చెన్న బసవ ప్రభు మహాస్వాముల వారు విచ్చేసి డాక్టర్ వెన్న ఈశ్వరప్పకు ఆశీర్వచనాలు అందించనున్నారు.అదేవిధంగా రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె.ఎస్. రవికుమార్, హరిప్రియ డెవలపర్స్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ టి. హరికృష్ణ విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారు.పల్లవి ఆడిటోరియంలో వేడుకలు..అక్టోబర్ 4వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మహమ్మదాబాద్ మండలం సంచర్ల గేట్ సమీపంలోని పల్లవి ఆడిటోరియంలో జన్మదిన మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామీజీల ఆశీర్వచనాలు, ప్రముఖుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరగనున్నాయి.డాక్టర్ వెన్న ఈశ్వరప్పపై అభిమానులు, ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు గుర్తుగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ జన్మదిన మహోత్సవానికి పరిగి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. పూజ్య స్వామీజీల ఆశీస్సులు పొందుతూ డాక్టర్ వెన్న ఈశ్వరప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ, అభిమానులు సాదరంగా ఆహ్వానించారు.ఇట్లు: ఆహ్వాన కమిటీ మరియు అభిమానులు, వెన్నాచేడ్ గ్రామం, గండీడ్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా.